

ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,9 నవంబర్ 2025

8 పేజీలు


# మాది ప్రజా ప్రభుత్వం



ప్రతి సమస్యను విటాం...పరిష్కరిస్తా..

ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి సుభాష్

ప్రజల నుంచి విశేష స్పందన

**ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు తమ రెవెన్యూ, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలను నేరుగా మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకురాగా...వారి వారి సమస్యలు విని... న్యాయబద్ధంగా ఉన్న సమస్యలను నిమిషాల మీద వాటికి పరిష్కారం సూచించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో**

మాది ప్రజా ప్రభుత్వం..ప్రజల సంక్షేమం అభివృద్ధి మా లక్ష్యం.. వారి సమస్యల పరిష్కారానికి చిత్త సుద్దితో కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. రామచంద్రపురం నియోజక వర్గంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి మంత్రి సుభాష్ కు తమ విన్నపాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వారి నిర్దేశించి మాట్లాడుతూ ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి అర్జీను



పరిశీలించి తక్షణమే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా నియోజక వర్గాలతో పాటు రాష్ట్ర కార్యాలయంలో కూడా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి, కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



## కోనసీమ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దాం

**– జిల్లా ఇన్చార్జి మంత్రి అచెన్ననాయుడు**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషిచేద్దామని వ్యవసాయ సహకార ఉద్యాన డైయిరీ డెవలప్మెంట్ మత్స్యశాఖల మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కె.అచెన్ననాయుడు అన్నారు.శనివారం జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించారు.ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాలు, వ్యవ సాయ ఉద్యాన పౌరసరఫరాలు మార్కెటింగ్, విద్యుత్ వివిధ రెవెన్యూ సమస్యలు వైద్యవసతుల కల్పన పశు సంవర్ధన పాడి పరిశ్రమల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు

- తరువాయి 2లో..



## దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**– ఎమ్మెల్యే రాజప్ప**

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శనివారం ఉదయం పెద్దాపురం పట్టణం లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నూతనపాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దేవస్థానాల అభివృద్ధికి

- తరువాయి 2లో..

## పాడైన రోడ్లను నిర్మాణానికి ప్రణాళికలు

**-శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ అర్బన్ నియోజకవర్గం నందు గుంతలు ఏర్పడిన ప్రధాన రహదారులను త్వరితగతిని నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తుఫాన్లు కారణంగా పాడైన ప్రధాన రహదారులను శనివారం కొండబాబు ఆర్&బి శాఖా మరియు నగరపాలక సంస్థ అధికారులతో కలిసి వార్ఫ్ రోడ్, చంద్రిక థియేటర్ రోడ్డు, నరసింహారోడ్, ఘాటీ సెంటర్, ముస్సిబ్ జంక్షన్,మీాచీచార్టీస్, బాలయోగి సెంటర్ రోడ్‌లను పరిశీలించారు.ఈసందర్భంగా కొండ బాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో కొన్ని ప్రధాన రహదారులు తుఫాను మరియు వర్షాల కారణంగాగుంతలు ఏర్పడి పాడవడం జరిగిందని, పాడైన రోడ్లను వెంటనే నిర్మించేందుకు చర్యలు



చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో =డదీ మరియు మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులు పంతాడి రాజు, వీణ ఖాన్, కోడా రమణ, సంఘాని నాగూర్, వీణ ఆన్సర్, చొక్కా గిరి, సంఘాని గంగాధర్, మేడిశెట్టి చిన్ని, పాలిక నాని, పెదపూడి కుమార్, కామడి దసరథ, రాళ్లపూడి ప్రకాష్,పిర్లలక్ష్మి ప్రసన్న, పసగడుగుల శేషగిరిరావు, బూడి ప్రకాష్, గౌరుసు దుర్గారావు,బొడ్డు శివాజీ, పాలిపు రాజు, తాడిచర్ల వెంకటేశ్వరరావు,జాన్ వెస్లీ, చింతపల్లి తాతారావు, మూగు రాజు, తదితరులు పాల్గొన్నారు.



## పీఎంఏవై 2.0 సర్వే వేగవంతం

**నవంబర్ 30 నాటికి పూర్తి చేయాలి : కలెక్టర్ కీర్తి చేకూరి**

**- ఇప్పటి వరకు 1442 గృహాల సర్వే పూర్తి చేశాం**
**- శనివారం గోకవరం మండలంలో క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియ పరిశీలన-హౌసింగ్ పిడి నాతి బుజ్జి**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** "ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి స్వంతఇల్లుసాకారం అయ్యేలా కట్టుదిట్టంగా పర్యవేక్షించాలనీ, అధికారులు పర్య వేక్షణలో సర్వేను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.

- తరువాయి 2లో..

# జనసేన పార్టీలో చేరిన పాతకోట గిరిజనులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం పరిధిలోని వై.రామవరం మండలంలో లోతట్టు ప్రాంతంలో ఉన్న పాతకోట పంచాయతీ నుంచి గిరిజనులు రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఆశయాలు నచ్చి వై రామవరం మండల జనసేన పార్టీ నాయకులు పుష్పరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి 100 కుటుంబాలు చేరడం జరిగిందని జనసేన నాయకులు శనివారం ప్రకటించారు.ఇందులో భాగంగా రంపచోడవరం నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి జనసేన పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి వారిని ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గిరిజన గ్రామాలపై ఎంతో దృష్టి పెట్టి ఆయా గ్రామాలను అభివృద్ధి బాటలో ఉంచాలన్న ఆశయంతో పనిచేస్తున్నారన్నారు. అదేవిదంగా మారుమూల ప్రాంతమైన గందమూరు గ్రామం, ఇంకా పలు పంచాయతీ గ్రామాలు లోతట్టు ప్రాంతంలో అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అలాగే గుర్తేడు కొత్తగా మండల కేంద్రం అయిన సందర్భంగా ప్రజలందరూ అదృష్టంగా భావించి గిరిజన గ్రామాలు అభివృద్ధి బాటగా అడుగులు వేయాలన్నారు. ఈ సందర్భంగా వై రామవరం మండల జనసేన నాయకులు పుష్ప రాజు మాట్లాడుతూ ప్రజలందరూ కూటమి ప్రభుత్వ పథకాలు పొందాలని, అదేవిదంగా కూటమి ప్రభుత్వంలో భాగంగా అందరు కలిసిమెలిసి ఉండాలని కోరారు. జనసేన పార్టీని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వెయ్యాలని, ఇందుకోసం జన సైనికులు, వీర మహిళలు భాధ్యత తీసుకోవాలని కోరారు. అంతే కాకుండా పంచాయతీ గ్రామాలలో ఎవరికైనా ఏ విధమయిన ఇబ్బందులు ఉంటే జనసేన పార్టీ కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వై. రామవరం మండల జనసేన నాయకులు ఆర్. పుష్పరాజ్, పలు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీను, త్రిమూర్తులు, దుర్గా ప్రసాద్ యూత్ అధ్యక్షులు బి. సత్య, కుప్పాల జయరాం, పొడుగు సాయి, లోకేష్,వీర మహిళా పండా వరలక్ష్మి, రంపచోడవరం కో ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు రాజారెడ్డి, పంచాయతీ జన సైనికులు గొర్లె చిరంజీవి, కె.రాఘవరెడ్డి, డి కుశరాజు, పి. సతీష్ రెడ్డి, వీర మహిళలు పాల్గొన్నారు.

# పీఎంఏవై 2.0 సర్వే వేగవంతం

**మొదటిపేజి తరువాయి**

తూర్పు గోదావరి జిల్లాలో పీఎంఏవై 2.0 (ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన – (గ్రామీణ) కింద గృహాల సర్వే పనులు మళ్లీ వేగంగా కొనసాగుతున్నాయనీ, ఆవాస్ ప్లస్ యాప్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యలు పరిష్కారమవడంతో సర్వే తిరిగి ప్రారంభమైందని జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. బుజ్జి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. శనివారం గోకవరం మండలంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి, సర్వే పనులును హౌసింగ్ పిడి పరిశీలన చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు నవంబర్ 30వ తేదీ నాటికి సర్వేను పూర్తిచేయాలనే లక్ష్యంతో అధికారులు క్షేత్ర స్థాయిలో సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు.ప్రతి గ్రామంలో అర్హులైన గృహరహిత కుటుంబాల వివరాలు సేకరించేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయని తెలిపారు. తూర్పు గోదావరిలో ఇప్పటివరకు మొత్తం 15,533 దరఖాస్తులు స్వీకరించగా, అందులో 657 సర్వేలు పూర్తయ్యాయి, మిగిలిన 14,876 సర్వేలు కొనసాగుతున్నాయి. వీటిలో 1,442 గృహాల సర్వే పూర్తి అయిందని, 14,091 దరఖాస్తులకు చెందిన సర్వే జరుగుతోందనీ నాతి బుజ్జి తెలిపారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోంది. అర్హులైన ప్రతి కుటుంబం పేరు జాబితాలో చేర్చేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరిస్తున్నారని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బుజ్జి తెలిపారు.

–మండలాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి

అనపర్తి (225 దరఖాస్తులు, 22 సర్వే పూర్తయినవి), బిక్కవోలు (345, 20), చాగల్లు (320, 41), దేవరపల్లె (1,278, 20), గోకవరం (798, 8), గోపాలపురం (1,521, 8), కడియం (575, 6), కోరుకొండ (1,408, 1), కొవ్వూరు (299, 49), నల్లజర్ల (2,981, 15), నిడదవోలే (641, 42), పెరవలి (666, 188), రాజమహేంద్రవరం (గ్రామీణ) (585, 76), రాజానగరం (1,798, 66), రంగంపేట (595, 22), సీతానగరం (761, 12), తాళ్లపూడి (435, 46), ఉండ్రాజవరం (302, 15).

# క్యాన్సర్‌పై అవగాహనకు ఆశ్రం క్యాన్సర్ కేర్ విద్యార్థుల కార్యాక్రమాలు



**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగు తుండటంతో అవగాహన,నివారణ అత్యవసర ప్రజారోగ్య అవసరాలుగా మారాయి.ప్రజలు, వైద్య సమాజం కలిసి ముందస్తు చర్యలు, ప్రారంభ దశలో నిర్ధారణను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది.ఈదిశగా అశ్రం క్యాన్సర్ కేర్ ఈనెల క్యాన్సర్ అవగాహన క్విజ్ పోటీని వైద్య ,అనుబంధ ఆరోగ్య విద్యార్థుల కోసం నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం,అకడమిక్ ప్రతిభను ప్రోత్సహించారు.అవగాహనను మరింత విస్తరించేందుకు, ఈ నెల 6న ఉదయం 8 నుండి 9 గంటల మధ్య కొత్త బస్ స్టాండ్‌లో ఫ్లాష్ మాబ్ కూడా నిర్వహించారు. విద్యార్థులు, ఆంకాలజీ బృందం చురుకైన పాత్రతో పాల్గొన్న ఈ కార్యక్రమం ప్రజల దృష్టిని ఆకర్షించింది. అవగాహనే నివారణకు మొదటి అడుగు. క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తించడం ప్రాణాలను కాపాడగలదు. లక్షణాలు, స్క్రీనింగ్ పరీక్షల గురించి ప్రజలు తెలుసుకోవడం మన అందరి బాధ్యత అని సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ శైలజా సూర్యదేవర పేర్కొన్నారు. డా.ఉమారాణి మాట్లాడుతూ బహుళ రంగ నిపుణుల సమన్వయ బృందం వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయన్నారు.

ఆసుపత్రి విజన్‌పై మాట్లాడిన డాక్టర్ కె.హనుమంతరావు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,అశ్రం హాస్పిటల్స్ ఎల్లప్పుడూ ఆరోగ్య సేవలు, వైద్య విద్యలో ముందంజలో ఉండేందుకు కృషి చేస్తోంది. త్వరలో ప్రారంభమవనున్న అశ్రం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఆంకాలజీతో పాటు వివిధ సవాళ్ల వైద్య చికిత్సలకు ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. హైదరాబాద్, చెన్నై,బెంగళూరు వంటి నగరాల్లో అందుతున్న నాణ్యతా ప్రమాణాలను ఇప్పుడు ఏలూరులో అందించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజిస్ట్ డా.సింధు, డా.సారధి, సర్జికల్ అంకాలజిస్ట్ డా.శైలజ,డా.చంద్ర శేఖర్, రేడియోషన్ అంకాలజిస్ట్ డా.కణ్మణి,డా.మౌనిక, డా.ధాత్రి ఆశ్రం మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డా.చేబ్రోలు శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డా.ఎస్. వేణుగోపాల్ రాజు, మెడికల్ సూపరింటెండెంట్ డా.శాంతయ్య, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.హరీష్ గౌతమ్ గ్రూప్ సి.ఒ.ఒ రాజరాజన్,ఇతర వైద్యులు సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమిష్టిగా కృషి చేద్దాం

**మొదటిపేజి తరువాయి**

ప్రసంగిస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో సమర్థవంత మైన ప్రణాళికలతో ముం దుకు వెళ్లాలన్నారు.మొంథా తుఫాన్ ప్రభావాన్ని అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఒకమహిళ చెట్టుపడి చనిపోవడం దురదృష్టకరమ న్నారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలు వాటి ప్రస్తుత స్థితిపై సంబంధిత అధికారులు కమిటీ సభ్యు లకు వివరించారు. వ్యవ సాయంపై ఆధార పడిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుం ఉండేందుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలను మంత్రివర్యుల కు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వివరించారు. ఈ ప్రతిపాదన లు క్రోడీకరించి డెల్టా డ్రైనేజీ పూడికతీత ఆధునీకరణ వ్యవస్థకు అవసరమైతే బ్యాంకు రుణం ద్వారా చర్యలు చేపట్ట నున్నట్లు మంత్రి వెల్లడించారు.. తుఫాన్ ప్రభావంతో పునరావాస్ కేంద్రాలకు వచ్చిన ముంపు బాధితులకు పునరావాస ఉపశ మన కార్యక్రమాల్లో భాగంగా 25కేజీలు బియ్యంఐదురకాలు నిత్యవసరాలుతో పాటుగా 3వేల రూపాయల తాత్కాలిక ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.

బీమా ప్రీమియం ఉన్న రైతులకు బీమా పరి హారాలు కూడా అందిం చడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిర్దేశించిన టార్గెట్ 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు గా ఉందన్నారు. ధాన్యం భద్రపరుచు కునే నిమిత్తం అవసరమైన మేరకు సరఫరా కాబడిన తార్పాలిన్లు సమకూర్చా లన్నారు. ప్రభుత్వాలు మంజూరు చేసేపథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సమాచారాన్ని జిల్లా స్థాయి అధికారులు స్థానిక ప్రజాప్ర తినిధులకు తెలియజేసి వారి భాగస్వామ్యంతో ఆయా నిర్మాణాలద్వారా వస తుల కల్పనకు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవడానికి కృషి చేస్తూ ఆయా వసతులు సంక్షేమ ఫలాల లబ్ధిని చిట్టచివరి లబ్ధిదారుని వరకు అందించాలన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాల పట్ల అధికారులు తక్షణమే స్పందించి ఆయా గ్యాప్‌లను పూరించేందుకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వం గ్రామ సచివా లయాన్ని విజన్ యూనిట్ గా నియోజ కవర్గం విజన్ డాక్యుమెంట్ కార్యాలయంగా ప్రకటించిందని వాటి ద్వారా ప్రజలకు సుపరి పాలన అందించాలన్నారు. నిరుపయోగంగా ఉన్న హెల్త్ సెంటర్లలో తాత్కాలి కంగా సిబ్బందిని నియమిం చి ఆరోగ్య సేవలు పునరుద్ధరించాలన్నారు. నరేగా అనుసంధానంతో సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ప్రకారం పనులు చేపడుతూ 100 పని దినా లు కల్పించాలని ఆదేశించారు.

ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందేలా జల వనరుల శాఖ ప్రతిపాదనలను రూపొందించి ఆ మేరకు నిధులు కోరుతూ రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించాలన్నారు. కార్మిక శాఖ మాత్యులు సుభాష్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారుల సమన్వయంతో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలె క్టర్ ఆర్ మహేష్ కుమార్, డిఆర్ఓ కే మాధవి, శాసన మండల సభ్యులు పేరా బత్తుల రాజశేఖరం, తోట త్రిమూర్తులు, బొమ్మి ఇజ్రా యిల్, కె సూర్యనారాయణ రావు, శాసనసభ్యులు ఆనందరావు, బండారు సత్యానందరావు వేగుళ్ళ జోగేశ్వరరావు, దేవ వర ప్రసాద్ గిడ్డి సత్యనారాయణ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**మొదటిపేజి తరువాయి**

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌లు ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్‌రాజా సూరిబాబురాజు,శ్రీలలిత ఎంటర్‌ప్రైజెస్ అధినేత మట్టే శ్రీనివాస్‌లు మాట్లాడారు.

అనంతరం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా జల్లూరు వీర్రాజు, సభ్యులుగా పాశిల వెంకటరమణరావు, యర్రమిల్లి సత్యవెంకట రమణ, తమ్మన రమాదేవి, మట్టే ప్రదీప్, పసుపులేటి సత్యవాణి, పసుపులేటి ఉమ, లంక వరలక్ష్మి, పూసపాటి శ్రీనివాస రావు, ఎక్స్ అఫిషియో మెంబర్‌గాఅర్చకులు పెద్దింటిరమేషాచార్యులుతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, దేవస్థానసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ క్రీడల కోసం ఎంపికలు

**- నవంబర్ 12, 13 తేదీల్లో**
**రాజమహేంద్రవరం వేదికగా జిల్లా స్థాయి పోటీలు**
**- జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డి.ఎం.ఎం.శేషగిరి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడల కోసం తూర్పు గోదావరి జిల్లా జట్ల ఎంపికలు ఈనెల 12, 13 తేదీల్లో రాజమహేంద్రవరంలోని పలు వేదికల్లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డి.ఎం.ఎం. శేషగిరి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి తెలిపారు.

-వేదికలు / క్రీడాంశాలు : నవంబర్ 12న రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ క్రీడల ఎంపికలు జరుగుతాయి. అదే రోజు ప్రభుత్వ ఎస్.కె.వి.టి. కళాశాలలో బాస్కెట్‌బాల్, క్యారమ్స్, చెస్, ఫుట్‌బాల్, యోగా, అలాగే ఫ్యాట్ టు ఫిట్ జిమ్, దానవాయి పేట ప్రాంగణంలో వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ విభాగాల్లో ఎంపికలు జరుగుతాయి.

నవంబర్ 13న బొప్పన అకాడమీ (హుకుంపేట)లో బాడ్మింటన్, చరణ్ కార్తీక్ టేబుల్ టెన్నిస్ అకాడమీ (ఎ.వి. అప్పారావు రోడ్)లో టేబుల్ టెన్నిస్, అలాగే ఎస్.కె.వి.టి. కళాశాలలో స్విమ్మింగ్, హాకీ, లాన్ టెన్నిస్, రెజ్లింగ్ ఎంపికలు జరగనున్నాయి.అదనంగా డాన్స్, మ్యూజిక్, షార్ట్ ప్లే విభాగాలలో కూడా పురుషులు, మహిళలకు (ఓపెన్ కేటగిరీ - నాన్ యూనిఫాం ప్రభుత్వ ఉద్యోగులు) పాల్గొనే అవకాశం కల్పించారు. పాల్గొనదలచిన వారు ప్రభుత్వ ఉద్యోగి ఐడీ కార్డు, ఆధార్ కార్డు జెరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో ఉదయం 9 గంటలకు సంబంధిత వేదికల వద్ద హాజరుకావాలని సూచించారు. క్రీడాకారులు తమ తమ క్రీడా సామగ్రితో రావాలని చెప్పారు. ఎంపికలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పర్యవేక్షణలో, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రమాణాలు , మార్గదర్శకాలకు లోబడి జరుగుతాయని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొన దలచి హాజరయ్యే వారికి ఎటువంటి టిఎ/డిఎ ఇవ్వబడదని, నిర్దేశించిన తేదీలకు ఆలస్యంగా వచ్చిన వారిని తుది ఎంపిక జాబితాలో చేర్చడం జరగదని ఆయన తెలిపారు.ఇతర వివరాలకు ఫోన్: 9032934038ను సంప్రదించాలని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డి.ఎం.ఎం. శేషగిరి తెలిపారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించిన “డి.పి.యస్” విద్యార్థి విత్తనాల కుశాల్ నాగ వెంకట్

**- అభినందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కాట్రేనికోన గ్రామ విద్యార్థి విత్తనాల కుశాల్ నాగ వెంకట్ (వయస్సు 7 సంవత్సరాలు 9 నెలలు) స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మూడో తరగతి చదువుతున్నాడు. ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాడు. ఈ చిన్నారి 195 దేశాల పేర్లు వాటి రాజధానుల పేర్లు కేవలం 2 నిమిషాల 59 సెకన్ల 11 మిల్లి సెకన్ల కాలవ్యవధిలో చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో అవార్డు సంపాదించాడు. శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను అమలాపురంలో కలిసారు. తను అందుకున్న అవార్డును చూసి మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారి విత్తనాల కుశాల్ నాగ వెంకట్ ను మనస్ఫూర్తిగా అభినందించి బావి జీవితంలో మరిన్ని అవార్డులు చేజిక్కించుకొని, జిల్లాకు రాష్ట్రానికి ఆపై దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని ఆ చిన్నారిని మంత్రి ఆశీర్వదించారు. చిన్నారిలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న తల్లి దివ్యను కూడా మంత్రి అభినందించారు.

# శీ పుంతల ముసలమ్మ అమ్మవారి అఖండ అన్నసమారాధన

**నరసాపురం,మేజర్ న్యూస్:** పట్టణంలోని 7 వ వార్డులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మెన్ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు ఇంటి దగ్గర వేంచేసి యున్న శ్రీ శ్రీ పుంతల ముసలమ్మ అమ్మవారి అఖండ అన్నసమారాధన శుక్రవారం నిర్వహించారు. కొవ్వలి ఫౌండేషన్ ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్. సెక్రటరీ ,ట్రెజరర్ నిమ్మకాయల గోపాలరావు నీలిమ దంపతులు,కొండా శ్రీధర్ జయలక్ష్మీ దంపతులు ప్రారంభించారు.ముందుగా అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో జనసేన నరసాపురం పట్టణ ప్రెసిడెంట్ కోటిపల్లి వెంకటేశ్వరరావు,సంకు భాస్కర్ నాయుడు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోటిపల్లి రాంబాబు, గుగ్గిలపు బుజ్జి, చినిమిల్లి త్రిమూర్తులు, గంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 9, 2025 సుబ్రహ్మణ్య మైదానంలో ఉద్యోగ మేళా

**- మెప్మా పిడి టి. కనక రాజు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మెప్మా మరియు నిపుణ హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నవంబర్ 9,2025 ఆదివారం రోజున రాజమండ్రి సుబ్రమణ్య మైదానంలో నిర్వహించనున్నట్లు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.కనకరాజు శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. రిటైల్, హెల్త్‌కేర్, బ్యాంకింగ్ & ఫైనాన్స్, హాస్పిటాలిటీ, మాన్యుఫాక్చరింగ్, ఎడ్యుకేషన్ వంటి విభిన్న రంగాలకు చెందిన 15 కంటే ఎక్కువ ప్రఖ్యాత కంపెనీలు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొననున్నాయి. ఈ మేళా నిరుద్యోగయువతకు, ఉద్యోగార్థులకు అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఒక మంచి వేదికగా నిలుస్తుందన్నారు. అర్హతలు: 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మా, నర్సింగ్ మొదలైన విద్యార్హతలు కలిగిన వారు పాల్గొనవచ్చు.

అందరు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా తూర్పు గోదావరి జిల్లా వారు విజ్ఞప్తిచేశారు.తేదీ:నవంబర్ 9,2025 (ఆదివారం)స్థలం: సుబ్రమణ్య మైదానం, మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా, రాజమండ్రి ఉదయం 9 గంటల నుంచి.

# కలెక్టరేట్‌లో మహర్షి కనకదాస జయంతి వేడుకలు

**- చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి**
**- జెసి మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కర్ణాటకకు చెందిన మహర్షి కనకదాసు (1509-1609) భక్తి, సమానత్వం, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడని, గొప్ప కృష్ణ భక్తుడని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ తెలిపారు.

కనకదాసు కీర్తనల ద్వారా భక్తి సాహిత్యాన్ని ప్రజలకు సులభంగా చేరవేశారని అన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడుల తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కనకదాస జయంతిని జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం మహర్షి కనకదాస చిత్రపటానికి పుష్పమాలలు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, సామాజిక భేదాలను అధిగమించి భగవంతుని భక్తితో చేరుకునే మార్గాన్ని కనకదాసు చూపించారని, ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కీర్తనల ద్వారా భక్తి సాహిత్యానికి కొత్త దిశను చూపిన కనకదాసు, భక్తి రూపంలో సమానత్వ సందేశాన్ని విస్తరించారని మేఘా స్వరూప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతా రామ మూర్తి, జిల్లా వెనుకబడుల సంక్షేమ అధికారి బి. శశాంక, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యంలో రేడియాలజీ చాలా ముఖ్యమైన పాత్ర



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సత్య స్కాన్ సెంటర్‌లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ రేడియోలజి దినోత్సవం సందర్భంగా ప్రజలకు ప్రముఖ రేడియోలజిస్ట్ డా కాదా వెంకట రమణచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా కాద వెంకట రమణ మాట్లాడుతూ “ప్రతి సంవత్సరం నవంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని, ఆధునిక ఆరోగ్య సంరక్షణలో రోగ నిర్ధారణ మరియు చికిత్సలో రేడియాలజీ యొక్క కీలక పాత్రను ప్రోత్సహించడానికి మరియు ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ రోజును పాటిస్తారని,1895, నవంబర్ 8న జర్మన్ భౌతిక శాస్త్రవేత్త విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్,ఎక్స్-రే కిరణాలను అనుకోకుండా కనుగొన్నారని, ఈఆవిష్కరణ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని అన్నారు.

కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాఅడ్డాల మాట్లాడుతూ “వైద్యంలో రేడియాలజీ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఇది ఎక్స్-రేలు, సిటి స్కాన్‌లు, ఎమ్ అర్ ఐలు మరియు అల్ట్రాసౌండ్‌లతో సహా అనేక రకాల ఇమేజింగ్ పద్ధతులను కలిగి ఉంటుందని, ఈ పద్ధతులు వ్యాధులను ముందస్తుగా గుర్తించడంలో మరియు సరైన చికిత్సా ప్రణాళికలను రూపొందించడంలో వైద్యులకు సహాయపడతాయని అన్నారు. రేడియాలజిస్టులు మరియు రేడియోగ్రాఫర్లు రోగుల సంరక్షణలో మరియు వ్యాధులను ముందుగా గుర్తించడంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తారో ఈరోజు తెలియజేస్తుందని, దీనివల్ల అనవసరమైన శస్త్రచికిత్సలు తగ్గుముఖం పట్టాయి మరియు మెరుగైన చికిత్సా ఫలితాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు ,ప్రజలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# కరకుదురు గ్రామంలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



- వ్యక్తిత్వ వికాసానికై గ్రామ జీవన విధానాన్ని తెలుసుకోవాలి
- వి.సత్యనారాయణ కరకుదురు గ్రామ పంచాయతీ సర్పంచ్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి యల్ నాయుడు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం విభాగం ఆదేశాల మేరకు పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. జ్యోతిప్రజ్వలన, ప్రార్థనాగీతంతో ప్రారంభమైన ఈకార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ వారం రోజులు గ్రామంలో జరగనున్న సేవా కార్యక్రమాల్లో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కరకుదురు గ్రామపంచాయతీ సర్పంచ్ వి సత్యనారాయణ మాట్లాడుతూ నేను అనే భావాన్ని వదిలి మనం అనే భావంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థి తను అభివృద్ధి చెందుతూ తన చుట్టూ ఉన్న వారిని అభివృద్ధి పదంలో నడిపించాలని అన్నారు. ఈ విధమైన సేవా భావం కలిగిన విద్యార్థులు సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఎంపికై మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డీసీ చైర్మన్ సానా శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ ప్రజలకు విద్య,వైద్య, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గ్రామ బిజెపి సీనియర్ నాయకులు టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ అవసరాలు తెలుసుకుని మంచి సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు ఆదిత్య ఎన్ ఎస్ ఎస్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ వంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని గ్రామ విద్యార్థులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుధాకర్, యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని, గ్రామస్తులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నిర్దేశించిన విధంగా చిన్నారుల విద్యాబోధన ఉండాలి

**పెదవేగి,మేజర్ న్యూస్:** అంగన్వాడీ చిన్నారులకు పూర్వ ప్రాదమిక విద్య విషయమై అందిస్తున్న నిత్య ప్రణాళిక ఆధారంగా చిన్నారుల విద్యా బోధన ఉండాలని ఐసీసీ ప్రధమ్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలిపారు. పెదవేగిలోని 123 అంగన్వాడీ కేం ద్రాన్ని శ్రీనివాసరావు పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పూర్వప్రాదమిక విద్యా విషయాలను ఆయన పరిశీలించారు. అలాగే తల్లులకు అందుతున్న సేవలను లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. విల్లాలతో కలిసి ఆటపాటల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ చిన్నారుల పూర్వప్రాథమిక విద్యకు సంబంధించి మహిళా శిశు సంక్షేమశాఖ ఏరోజుకారోజు నిర్వహించే ప్రణాళికను పంపిస్తుందని, దానికనుగుణంగా చిన్నారులకు విద్యాబోదన చేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు.

# కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**కాకినాడ, మేజర్ న్యూస్ : కోరమండల్** ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ ఉన్నంతలోనే మన ఖర్చులు తగ్గించుకుని ఆపదలో ఉన్న వారి అవసరాలు తీర్చగలిగితే అంతకు మించిన ధర్మం మరొకటి ఉండదన్నారు. ఆ దిశగానే తమ మహిళా సంఘం ప్రతినెల ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు అందజేస్తుందన్నారు. సంఘ సభ్యురాలు కవిత మాట్లాడుతూ ప్రతిఫలాపాక్ష లేకుండా పరులకు సహాయం చేయడమే దానగుణమన్నారు. సమాజానికి ఏదైనా సేవ చేయాలనే సంకల్పంతో తమ సంఘ సభ్యులు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ



కార్యక్రమంలో సంఘ కార్యదర్శి మల్లీశ్వరి, కోశాధికారి శ్రీదేవి, సభ్యురాలు లక్ష్మీ సృజన, విజయలక్ష్మి, ప్రవీణ, మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు,నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దాయిల అరెస్ట్-ఆటోలు మోటారు సైకిళ్ళు స్వాధీనం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, అనకాపల్లి మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో జరిగిన 40 వాహన దొంగతనాలు కేసుల్లో నిందితులను అరెస్టు చేసి రూ.48 లక్షల విలువైన 18 ఆటోలు, రూ.12 లక్షల విలువైన 22 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకోవడమైనదని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ వెల్లడించారు. నిందితులు
పెమ్మాడి ఆశీర్వాదం(36) తురంగి పెందుర్తి లోవరాజు(31) తూరంగి,కొల్లి దుర్గాప్రసాద్ ఏ కిమ్స్(34) గోలీలపేట, కాకినాడ.,కాల కృష్ణ అర్జున్(42)భావారం, కరప గ్రామం, కనుమూరి గణేష్(44) ముత్తానగర్, జగన్నాధపురం, కాకినాడ.నిందితులు ఇంటి వద్ద పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేసేవారు. హ్యాండిల్ లాక్ వేయని ఆటోలు త్రాడు సహాయంతో ఇంజిన్ వెనుక భాగం నుండి స్టార్ట్ చేసి తీసుకెళ్లేవారు.మోటార్ సైకిళ్లు మారు తాళాలతో తెరచి దొంగిలించేవారు. ప్రధాన నిందితుడు పెమ్మాడి ఆశీర్వాదం పాత నేరస్తుడు. ఇతనిపై గతంలో 3 ఇంటి దొంగతనాల కేసులు ఉన్నాయి. ఇతడు, పెందుర్తి లోవరాజు, కొల్లి దుర్గాప్రసాద్ ఏ కిమ్స్ మరియు ఇతరులు కలిసి వివిధ జిల్లాలలో వాహనాలను దొంగలించి, ఇంజిన్ నంబర్, చాసిస్ నంబర్లు మార్చి, తక్కువ ధరలకు కాల కృష్ణ, అర్జున్ మరియు కనుమూరి గణేష్‌లకు అమ్మేవారు.ఆటో మరియు ద్విచక్ర వాహనదారులు తమ తమ



వాహనాలను ఇళ్ళ వద్దకానీ, పార్కింగ్ స్థలాల్లో గాని పార్క్ చేసే సమయములలో విధిగా హండిల్ లాక్ మరియు చైన్ లాక్స్ వేసుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కేసులు చేధించడం లో కీలక పాత్ర వహించిన సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవరాజ్ మనీష్,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ, పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్, క్రైమ్ ఎస్సై బీ.వినయ్ ప్రతాప్, టౌన్ ఎస్సై వి.మణి కుమార్, మరియు సిబ్బంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు అందరినీ కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో పాటుగా కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కె వి సత్యనారాయణ పాల్గొన్నారు.

# మంత్రి వాసంశెట్టి సుభాష్ ఔదార్యం

- ప్రజాదర్బార్లో మహిళకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు చెట్టు మీద నుంచి పడి మంచానికే పరిమితమైన ఓ వ్యక్తి కుటుంబానికి అండగా నిలిచారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో కనకలక్ష్మి అనే ఓ మహిళ తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ మంత్రి సుభాష్ కు అర్జీ ఇచ్చారు. ఆమె సమస్యను విన్న మంత్రి సుభాష్ చలించి పోయారు. కనక లక్ష్మీ భర్త చెట్టు మీద నుంచి పడి మంచానికే పరిమితమయ్యారు. వైద్యులు ఆపరేషన్ చేసినా నయం కాలేదు. దీంతో వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంది. సమస్య విన్న మంత్రి సుభాష్ తక్షణం తన వ్యక్తిగత నిధుల నుంచి రూ. లక్ష రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందించారు. మంచి వైద్యం చేయించి ఆరోగ్యం బాగు చేయించాలని సూచించారు. మంత్రి సుభాష్ మంచితనాన్ని, సేవా గుణానికి పలువురు ప్రశంసించారు.

## నవంబర్ 10న యథాతథంగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం నవంబర్ 10న సోమవారం యథాతథంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వ్యయప్రయాసలకు లోను కాకుండా తమ డివిజన్, మండల కేంద్రాలు, గ్రామ-వార్డు సచివాలయాల్లోనే అర్జీలు సమర్పించి పరిష్కారం పొందవచ్చని ఆమె సూచించారు. అలాగే 1100 టోల్‌ఫ్రీ నంబర్ లేదా meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. గతంలో సమర్పించిన అర్జీల పరిష్కార స్థితి తెలుసుకోవడానికి 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నంబర్ ద్వారా సమాచారం పొందవచ్చని వివరించారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల సమయానుకూల పరిష్కారం కోసం ప్రభుత్వం 955230 0009 వాట్సాప్ గవర్నెన్స్ సేవను కూడా అందుబాటులో ఉంచిందని కలెక్టర్ తెలిపారు.

## రూ.1,81,653ల చెక్కును అందించిన కాకినాడ ఎంపీ



**శంఖవరం, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ఉద్దండ జగన్నాధపురం గ్రామానికి చెందిన రౌతు గంగరాజుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 1,81, 653ల ఆర్థిక సహాయపు చెక్కును కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) పంపిణీ చేశారు. జిల్లా కేంద్రం కాకినాడలోని ఎంపీ కార్యాలయంలో లబ్ధిదారునికి ఈ చెక్కును శనివారం ఎంపీ అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రైల్వే డివిజన్ సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లి నాగేశ్వర్రావు, కాకినాడ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలు గౌతు లక్ష్మి పాల్గొన్నట్టు ఈ మేరకు ఎంపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# కంచిపల్లి శ్రీనివాసు హత్య కేసులో 8 మంది అరెస్ట్

- పథకం ప్రకారం మద్యం సేవించేందుకు రమ్మని స్నేహితులే పాశవిక హత్య
- రౌడీయిజాన్ని సహించేది లేదన్న ఎస్పీ రాహుల్‌కుమార్ మీనా




**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు వేధిస్తుండడంతోపాటు తనను ధూషిస్తూ మాట్లాడిన ఆడియో సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో సహించలేని రౌడీ షీటర్ తన ఉనికిని కాపాడుకునేందుకు ఒక వ్యక్తిని అత్యంత కిరాతకంగా హత్య చేయించాడు.. మృతుని స్నేహితులకే హత్యచేసే పనిని అప్పగించి తన కసిని తీర్చుకున్నాడు. అమలాపురంలో సంచలనం రేకెత్తించిన కంచిపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి హత్య కేసులో ఎనిమందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు. ఈ సంఘటనపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. ఇటీవలే మృతుడు కంచిపల్లి శ్రీనివాస్ అమలాపురం పట్టణానికి చెందిన రౌడీషీటర్ గంగుమళ్ల షణ్ముకేశ్వరరావు (కాసుబాబు)ను ధూషిస్తున్న ఆడియో రికార్డ్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యిందని, అప్పటికే అప్పులు, ఆరోగ్యసమస్యలతో సతమతవుతోన్న రౌడీషీటర్ కాసుబాబు వైరల్ అవుతోన్న ఆడియో తన ప్రతిష్ట దెబ్బతిన్నట్లుగా భావించిన క్రమంలోనే తనను ధూషించిన కంచిపల్లి శ్రీనివాస్‌ను హత్య చేయడం ద్వారా తన ఉనికిని చాటుకోవాలని, అందరిలోనూ భయాన్ని కలిగించాలన్న ఉద్దేశ్యంతో శ్రీనివాస్ మర్డర్‌కు స్కెచ్ వేశాడని వెల్లడించారు. తనను ధూషించాడన్న పగతో రగిలిపోతున్న ప్రధాన నిందితుడు కాసుబాబు తన పెంపుడు కుమారుడు అయిన అడబాల శంకర్‌లు కలిసి మృతుడు కంచిపల్లి శ్రీనివాస్ మర్డర్‌కు ప్లాన్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ నెల 25న మృతుడు శ్రీనివాస్ ఉదయం 10 గంటల ప్రాంతంలో రాజమండ్రి వెళ్తున్నానని తన భార్యకు చెప్పి స్కూటర్‌పై వెళ్లాడని, ముందుగా వేసుకున్న పథక రచనలో భాగంగా మృతుడుతో కలిసిమెలిసి తిరిగే సలాది రాంబాబు, భాస్కర్ల దుర్గ నాగ ప్రసాద్‌లు అదే రోజు కంచిపల్లి శ్రీనివాస్‌ను కారులో తీసుకెళ్లి కొత్తపేట మండలం వక్కలంక వద్ద మద్యం సేవిస్తూఉండగా ఇదే అదనుగా రాంబాబు, దుర్గ నాగ ప్రసాద్‌లు పదునైన కత్తులతో హత్య చేశారు. మృతదేహాన్ని అదే కారులోని వెనుక సీటులో పెట్టి ప్రధాన నిందితుడు గంగుమళ్ల కాసుబాబుకు వీడియో కాల్ చేసి చూపించారు. ఆతరువాత కారులో పి.గన్నవరం వశిష్ట గోదావరి వద్దకు తీసుకువెళ్లి మృతదేహాన్ని గోదావరిలో పడేశారు. అయితే మృతుడు కంచిపల్లి శ్రీనివాస్‌ను అత్యంత పాశవికంగా హత్యచేసినట్లు కుటుంబికులు ఆరోపించారు.

కంచిపల్లి శ్రీనివాస్ హత్య కేసులో ప్రధాన నిందితునిగా ఉన్న గంగుమళ్ల షణ్ముకేశ్వరరావు అలియాస్ కాసుబాబు, అతని పెంపుడు కుమారుడు అడబాల శంకర్ (ఏ2), సలాది రాంబాబు అలియాస్ అప్పన్న(ఏ3), భాస్కర్ల దుర్గ నాగ ప్రసాద్ (ఏ4) కరటం నరేష్(ఏ5) తోపాటు వీరికి ఆశ్రయం ఇచ్చిన యర్రంశెట్టి లింగయ్య (ఏ6), మోరం సత్య గంగా మాణిక్యాలరావు(ఏ7), మోరం వీరవెంకట సత్యశ్రీనివాస్(ఏ8) లను ముమ్మిడివరం, అన్నంపల్లి అక్విడెక్ట్ వద్ద అరెస్ట్ చేసినట్లు ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. వీరిని కోర్టుకు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. నిందితుల వద్దనుంచి మూడు కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్, సుజుకి యాక్సెస్ స్కూటర్, కత్తి, 15 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన అమలాపురం డీఎస్పీ టీఎస్ ఆర్ కే ప్రసాద్, పట్టణ సీఐ వీరబాబు, క్రైమ్ సీఐ గజేంద్రకుమార్, సిబ్బంది, ఐటీ కోర్ టీమ్‌ను ఎస్పీ అభినందించారు. రౌడీయిజాన్ని సహించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ సంతకాలు సేకరణ

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి.పి.పి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పెద్దాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు సామర్లకోట 22..23..24.. 25..26 వార్డులకు సంబంధించి స్టేషన్ సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు..

ఈ సందర్భంగా వైసిపి ఇంచార్జ్ దొరబాబు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను.ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాగా సురేష్ కుమార్,



ఇరుసుమళ్ళ సాయి, సేపెని రూప, సురేష్, కళ్యాణ్, పాలిక కుసుమ చంటిబాబు, గోపి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు కృషి




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మానవ హక్కుల పరిరక్షణకు తమవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ తెలిపారని జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మట్ట మెహర్ బాబా గౌడు తెలిపారు. ఐటీడీఏ పివోను మర్యాదపూర్వకంగా కలిసినట్టు నూతన జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మట్ట మెహర్ బాబా గౌడు పేర్కొన్నారు. జాతీయ మానవ హక్కుల సంఘం ఏ ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు మట్టా మెహర్ బాబా గౌడు, జిల్లా గౌడు సంఘం యువజన అధ్యక్షులు రేలంగి రాంబాబు గౌడు శనివారం రంపచోడవరం ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ను డి.ఎస్.పి జి. సాయి ప్రశాంత్ ను కలిశారు. మానవ హక్కుల సంఘం అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు.

అలాగే రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ న్యాయపోరాటం విషయంలో పోలీసుశాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా మట్టా మెహర్ బాబు గౌడు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం ఐక్య రాజ్యసమితి అందరికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందేలా ప్రపంచ దేశాల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. ప్రస్తుతం మానవ హక్కులపై జరుగుతున్న దాడులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని పరిరక్షించుకోవడం కోసం, కోల్పోతున్న హక్కులను పునరుద్ధరణ కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,45,750/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.78,315/-లు, కేశఖండన ద్వారా రూ.5,920/-, తులాభారం ద్వారా రూ.450/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.29, 895/- మొత్తం రూ.3,60,330/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య, మరియు ధర్మకర్తలు, సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, గ్రామస్థుల సహకారంతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇఓ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యం వల్ల వ్యక్తి గుండెపోటుతో మృతి

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం రాత్రి సామర్లకోట ఉప్పు వారి వీధికి చెందిన మలిరెడ్డి చక్రం(54) గుండెపోటు రావడంతో బంధువులు సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు.డ్యూటీలో ఉండవలసిన డాక్టర్ అందుబాటులో లేకుండా సిబ్బందితో వాట్సాప్‌లో ట్రీట్మెంట్ చేయడంతో పరిస్థితి విషమించి మలిరెడ్డి చక్రం (59) మృతి చెందాడు.ఆస్పత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు. సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి చేరుకుని ఆందోళన చేస్తున్న వ్యక్తులతో మాట్లాడుతున్న డిసిహెచ్ ఓ స్వప్న, మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్పీ రాహుల్ మీనాను కలిసిన శెట్టిబలిజ సంఘ నేతలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాను శెట్టిబలిజ సంఘ నాయకులు వాసంశెట్టి సత్యం, కుడిపూడి సూర్యనారాయణ ఎమ్మెల్సి ఆధ్వర్యంలోని బృందం శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16న అమలాపురంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శెట్టిబలిజల కార్తీక వన సమారాధన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి అనుమతి కోరారు. ఈ ఆత్మీయ కలయికకు ఉభయ తెలుగు రెండు రాష్ట్రాల నుంచి సుమారు రెండు లక్షల మందికి పైగా శెట్టి బలిజల సంఘీయులు హాజరవుతారని వెల్లడించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్తీక వన సమారాధనకు పోలీసు శాఖ నుంచి బందోబస్తు సహకారం అందించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో కార్తీక వన సమారాధన నిర్వహించుకోవాలని, అందుకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్పీ ను కలిసిన వారిలో సంఘ నేతలు వాసంశెట్టి సత్యం, కుడుపూడి సూర్యనారాయణ ( ఎమ్మెల్సీ) గుత్తుల సాయి శ్రీనివాస్, వాసంశెట్టి చినబాబు, పెచ్చెట్టి విజయలక్ష్మి, గుత్తుల నాగేశ్వరరావు, దొంగ శ్రీను, వక్కలంక చినబాబు, పెచ్చెట్టి కన్నా, పలివెల శ్రీను, చిట్టూరి విజయ్, చొల్లంగి సాయిబాబా, గుబ్బల దాసు, రాయుడు సత్య ఋషి, మామిడి చెట్టి బాలు, అనిశెట్టి శ్రీనివాస్, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి




రంపచోడవరం, మేజర్ న్యూస్ : మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యు.వరలక్ష్మి డిమాండ్ చేసారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా మొదటి మహాసభ కె శాంతి రాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మహాసభకు ముందుగా మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు వరలక్ష్మి సిఐటియు కార్మిక జెండాను ఆవిష్కరించారు. మహాసభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు గడుస్తున్నా, వారికి రావాల్సిన వేతనాలు, వంట బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంవల్ల మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. కిరాణా దుకాణాల వద్ద అప్పులు తీసుకుంటూ కుటుంబాలను నెట్టుకు రావాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని విమర్శించారు. తక్షణమే వారి సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్ వేతనాలు, వంట బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వంట చేసే సమయంలో ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినట్లయితే వారికి కనీసం ప్రమాద భీమ సౌకర్యం లాంటి మౌలిక సదుపాయాలు ఏమీ లేవన్నారు. కార్మికులందరికీ ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సంక్షేమ సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహాసభ సందర్భంగా 25 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్ష కార్యదర్శులుగా పుష్ప, ఎం రామలక్ష్మి, కోశాధికారిగా యు వరలక్ష్మిని, జిల్లా ఉపాధ్యక్షులుగా ఈ ఎం భద్రమ్మ, కె అమ్మాజీ, జిల్లా సహాయ కార్యదర్శులుగా వీరమణి, గంగాయమ్మను ఎన్నుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా కె శాంతిరాజును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రాంబాబు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, గిరిజన సంఘం జిల్లా నాయకులు తీగల శ్రీనివాస్, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

# రేపాక గ్రామాన్ని 41.5 కాంటూరులో చేర్చాలి



**కూనవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని రేపాక గ్రామంలో శాఖ సమావేశం జెట్టి మారయ్య అధ్యక్షతన జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బోర్రయ్య మాట్లాడుతూ రేపాక గ్రామాన్ని 41. కాంటూర్లు చేర్చి భూమి ప్యాకేజీ %=ఢ=% ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2022 సంవత్సరంలో ప్రభుత్వం పోలవరం ముంపునకు గురయ్యే గ్రామాలను రైడర్ సర్వేల ద్వారా గుర్తించినప్పుడు రేపాక గ్రామంలో ఊరి మధ్యలో రైడర్ సర్వే సంబంధించిన ప్లస్ గుర్తు స్టాగును వేశారు కానీ ఆ గ్రామాన్ని 41. కాంటురులో చేర్చకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సచివాలయంలోని సర్వేయర్ల సిబ్బందితో సర్వే చేయించడమే కాకుండా డ్రోన్ కెమెరాలతో సర్వే కూడా చేశారు కానీ రేపాక గ్రామాన్ని 41. కాంటురులో చేర్చకపోవడం ఏమిటని అన్నారు . ఇదే విషయమై కలెక్టర్ గారిని కలిసి ఈ విషయం గురించి గ్రామస్తులందరూ వెళ్లి 5/10/2025 ఐటీడీఏలో కలవటం జరిగింది. ఈ విషయాన్ని కలెక్టర్ కి విన్నవించినప్పుడు కలెక్టర్ గారు కూడా ఈ గ్రామాన్ని ఎందుకు చేర్చలేదు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి పంపించి విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. రైడర్ సర్వే పేరుతో ముంపు బాధితులను తప్పుడు తడకల లెక్కలు చూపి నిర్వాసితులను గందరగోళం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు స్థానిక సర్పంచ్ మడకం నాగమణి మాజీ సర్పంచ్ మడకం బుజ్జి మడకం సత్యనారాయణ వార్డ్ మెంబర్ మడకం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో కోటి సంతకాలసేకరణ - పాల్గొన్న ఇన్చార్జ్ ముద్రగడ గిరి



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైసీపీ పార్టీ చేపట్టిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిరసిస్తూ ఏలేశ్వరంలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు శనివారం పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షులు సిడగం వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు,నియోజకవర్గ పరిశీలకులు వమ్మి రఘురాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ నివాసం వద్ద నేతలకు శాలువా కప్పి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఏలేశ్వరం పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు పట్టణ పార్టీ పరిస్థితులపై చర్చించారు. అంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఏలేశ్వరం ఒకటో వార్డు నందు స్థానిక నేతల సమక్షంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ వైద్య కాలేజీలను ప్రైవేటీపరం పిపిపి విధానం ద్వారా చేయడాన్ని వివరించి స్థానిక ప్రజల నుండి సంతకాలు సేకరించారు.

ఈ సందర్భంగా ముద్రగడగిరి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేసే దిశగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు ఇచ్చిన హామీలను గాలికి వదిలారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అందుబాటులో వైద్య విద్యను అందించాలని సంకల్పిస్తే, కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా చంద్రబాబు బినామీలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పట్టం కట్టడానికి పనిచేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో ఓటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర రాంబాబు, సామంతులు సూర్యకుమార్, జువ్విన వీర్రాజు, వాగు బలరాం, కోరాడ ప్రసాద్, పేకల జాను బత్తిన శ్రీను, ఎద్దు నవీను, రేపాక నవీను, ఈపి రాము,దేగల చంద్రమౌళి, గుదాల వెంకటరత్నం, సేరు కృష్ణ, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ధవళేశ్వరం బ్రాంచ్

# ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరంలో జరిగిన ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యవర్గ సభ్యుల 11పోస్టులకు ఎన్నికల నామినేషన్ ఏకగ్రీవం అయ్యాయి. ఎస్.జె కుమార్ మరియు ఎన్ వి రావు ప్యానల్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యుల వివరాలు తెలియజేశారు. అధ్యక్షులుగా ఎస్ జె కుమార్ సహాయ అధ్యక్షులుగా ఎం ధర్మేంద్ర ఉపాధ్యక్షులుగా ఎన్.గోపికృష్ణ ,ఎస్ రాజు పి మోహన్ మరియు కార్యదర్శిగా ఎన్ వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శులుగా ఎం వెంకట రావు, శ్రీనివాస రాజు , ఆదుర్తి విశ్వ మోహన్, మహిళా సహాయ కార్యదర్శిగా సుహాసిని మరియు ట్రెజరర్ గా ఎం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా నిడదవోలు యూనిట్ అధ్యక్షులు నందీశ్వరుడు సహాయ ఎన్నికల అధికారి శ్రీకాంత్ మరియు అబ్బర్సర్ సేవా ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ మీసాల మాధవరావు కన్వీనర్ అనిల్ కుమార్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్ జి జి ఓస్ అధ్యక్షులు మరియు రాష్ట్ర ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎన్జీ జీవోస్ అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసరావు పాల్గొని ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ధవళేశ్వరం యూనిట్కి ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికలలో ఉద్యోగులందరూ కూడా ఉత్సాహంగా పాల్గొని ఎన్నికలను ఏకగ్రీవంగా చేసినందుకు అందరికీ కూడా శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలిపారు ఉద్యోగులందరూ కూడా సమిష్టిగా జిల్లా నాయకత్వం మరియు రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులకు లోబడి ప్రతి ఒక్కరు కూడా పనిచేయాలని తెలియజేశారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీని అందించి ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు.మండలంలోని కొత్తపేట గ్రామ శివారు మద్దులమెరక తుఫాన్ ప్రభావంతో నేలకొరిగిన వరి, అరటి తోటలను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన క్షేత్రస్థాయిలో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వరి, అరటి పంటలు పాడైన ప్రాంతాలలో పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మంథా తుఫాన్ ప్రభావంతో వరి,అరటి తోటలు రైతాంగానికి నష్టం వాటిల్లిందన్నారు. వీటిని పరి శీలించేందుకు మంగళవారం కేంద్ర బృందం రానున్నదని ఆయన తెలిపారు.జిల్లా వ్యవసాయ ఉద్యానశాఖలు అంచనాల నివేదికలు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. మైక్రో లెవెల్ సర్వే నిర్వహించి, నిజమైన నష్టగ్రస్తులను గుర్తించడం జరిగిందన్నారు. కేంద్ర బృందం పర్యటనకు సంబంధించి స్థానికంగా దెబ్బతిన్న పంటల ఛాయా చిత్రాల ఎగ్జిబిషన్ నిర్వహించాలని వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.శ్రీకర్, తహశీల్దార్ రాంబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు, జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ సహాయ సంచాలకులు వెంకట రామారావు, మండల వ్యవసాయ అధికారిణి ద్వారకాదేవి, మండల ఉద్యాన అధికారి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు చోడపనీడి భాస్కరరావు, యల్లమిల్లి జగన్మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# "చేయూత" నిస్వార్థ సేవలు ఆదర్శనీయం

**- చేయూత పేరులోనే సహాయం ఉంది**
**- సీఎం చంద్రబాబు ఆశయం పేదరిక నిర్మూలన**
**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సమాజానికి నిస్వార్థంతో సేవలు అందిస్తున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు, సంస్థ నిర్వహకులు రవికుమార్ ఆదర్శ భావాలు ప్రశంసనీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. చేయూత సంస్థ 8 వ వార్షికోత్సవ కార్యక్రమం కాకినాడ అంబేద్కర్ భవన్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలను రూపుమాపాలనే ఉద్దేశంతో ఉద్యోగ, ఉపాధ్యాయలతో కలిసి 8 సంవత్సరాల క్రితం చేయూత ను ప్రారంభించి నేడు అనేక శాఖలుగా విస్తరించి లక్షలాది మందికి సేవలు అందిస్తూ చేయూత అమూల్యమైన సేవలు అందిస్తోంది అన్నారు.దాదాపు 5 వేలకు పైగా సభ్యులతో కొనసాగుతూ 3 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సభ్యులుగా ఉండటం గొప్ప విషయం అన్నారు.
నిత్యాన్నదానంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రతిరోజూ రాత్రిపూట ఆదిత్య విద్యాసంస్థల సహకారంతో రోజుకి 350 మందికి పైగా రోగుల సహాయకులకు దాదాపు 1600 రోజులుగా అన్నం పెట్టడం సంతోషకరమన్నారు. అలాగే వీరు స్వంతంగా పిఠాపురం ప్రభుత్వ హాస్పిటల్ వద్ద 225 రోజులుగా గర్భిణీ స్త్రీలకు కడుపునింపుతూ ఆదర్శప్రాయంగా నిలిచారని ప్రశంసించారు. పలు రక్తదాన శిబిరాలు నిర్వహించి నేటికి 34 వేల యూనిట్లు రక్తాన్ని అందించి ఎంతోమంది క్షతగాత్రులను ఆదుకోవడం గొప్ప విషయం అన్నారు. చేయూత సంస్థకు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా భవన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ చేయూత ఏర్పాటు చేసే రక్తదాన శిబిరాల ద్వారా సేకరించే రక్తంలో ఎక్కువ భాగం తలసేమియా చిన్నారులకే అందించడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేయూతకు ప్రభుత్వం ద్వారా స్థలం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక భారంతో చదువుకు దూరం కాబోతున్న అనేక మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంతో వారి చదువుకి చేయూత నిస్తోందని, నేటికి 270 మందికి పైగా విద్యార్థుల చేయూత సంస్థ ఆర్థిక సహాయంతో చదువుకొని డాక్టర్స్ గా, లాయర్లుగా, ఇంజనీర్లు గా అనేక వృత్తులలో స్థిర పడటం పట్ల సంస్థను అభినందించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ వికలాంగులకు ఆర్థిక సహాయం అందించి వాళ్ళు నిలబడేలా షాపులు ఏర్పాటు చేయించడం నేటికి 18 షాపులు, ట్రై సైకిల్స్58, వీల్ చైర్స్42, అందించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం మంత్రి సుభాష్ చేతులమీదుగా చేయూత సభ్యులను ఘనంగా సత్కరించారు. మంత్రి సుభాష్ సుమారు రెండున్నర లక్షల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.తొలుత చేయూత సంస్థ నిర్వాహకుడు రవికుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి రమణ,జిల్లా అధ్యక్షులు గుద్దడ రామ్మోహన్, మాజీ అధ్యక్షులు బూరిగ ఆశీర్వాదం, ఆచంట రామారాయుడు, సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సీఎం దాసు, ట్రాన్స్పోర్ట్ విభాగ అధ్యక్షుడు రాజబాబు, ఎన్జీవో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు అశోక్ బాబు, కటకం శెట్టి బాబి, చేయూత సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కనకదాసు జయంతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంఘసంస్కర్త భక్త కనకదాస్ హరిదాస సాధువు అయిన కనకదాస్ సంగీతకారుడు , కవియే గాక సంఘసంస్కర్త అని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కనకదాసు జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక సంగీత స్వరకర్త అయిన కనకదాస్ కన్నడ భాషలో కీర్తనలు, రచనల ద్వారా సమానత్వం, ప్రేమ, భక్తి సిద్ధాంతాలను ప్రచారం చేశారన్నారు. నల చరిత్ర, హరి భక్తసార, నృసింహస్తవ, రామధ్యాన చరిత్ర ఆయన రచనలన్నారు. కృష్ణుడి పట్ల ఆయనకు అచ0చలమైన భక్తి ఉండేదన్నారు. దేవర నామాలు అని పిలువబడే ఆయన రచనలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ వెంకట్రావు, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి కార్యక్రమం

కాకినాడ,మేజర్న్యూస్ : తత్వవేత్తగా,కవిగా,సంగీతకారుడుగా, సంఘసంస్కర్తగా, కర్ణాటక సంగీత విద్వాంసుడిగా భక్త కనకదాసు విశేషమైన సేవలు అందించారని అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం సాధు కనకదాసు జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తన క్యాంపు కార్యాలయం ఆయన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి భక్త కనకదాసు చిత్రపటాన్ని పూలమానాలతో అలంకరించి, అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. కనకదాసు కర్ణాటక్ లోని హావేరి జిల్లా, బాదా గ్రామంలో ఒక కురుబ గౌడు కుటుంబంలో తిమ్మప్ప నాయకుడిగా జన్మించారన్నారు. సామాజిక సంఘసంస్కర్తగా కనకదాసు తన సాహిత్యం ద్వారా సామాజిక సమానత్వాన్ని ప్రబోధిస్తూ అంటరానితనం వంటి దురాచారాల నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆయన ప్రసిద్ధ హరిదాస సాధువుగా, తత్వవేత్తగా, కవిగా, సంగీతకారుడుగా, సంఘసంస్కర్తగా, కర్ణాటక సంగీత విద్వాంసుడిగా విశేషమైన సేవలు అందించారని, భక్త కనకదాసు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈసందర్భంగా తెలిపారు.



కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ శ్రీనివాసరావు, అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి పి. రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో పేదలకు వాట్సప్ వైద్యం

**- దవులూరి దొరబాబు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పేదలకు కొరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించాల్సిన డాక్టర్లు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని పెద్దాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. శుక్రవారం రాత్రి ఉప్పు వారి వీధి కి చెందిన మలిరెడ్డి భూచక్రం గుండె నొప్పి తో ఆస్పత్రికి వస్తే డ్యూటీలో ఉండవలసిన డాక్టర్ లేకపోవడంతో సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసి వాట్సాప్ లో రిపోర్ట్స్ పెట్టమని ట్రీట్మెంట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. సొంత గా పెట్టుకున్న ఆస్పత్రిలో పనిచేస్తూ ప్రభుత్వ డ్యూటీని గాలికి వదిలి పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. డ్యూటీ డాక్టర్ పై జిల్లా కలెక్టర్కు, వైద్య అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్ను సస్పెండ్ చేయాలని అన్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ లయన్స్క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. క్లబ్ అధ్యక్షులు కె సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ బాలల భవిష్యత్తు గురించి, వారి చదువు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా క్లబ్ తరపున పేద విద్యార్థులకు కంప్యూటర్లు, 2 బెంచీలు, ఫ్యాన్తో పాటు 4 సంవత్సరాల పాటు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున స్కాలర్షిప్లు అందిస్తామని ప్రకటించారు. దీని ద్వారా 6వ తరగతి చదివే ఆరుగురు విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు డి ఉమాశంకర్, జి భాస్కరరావు, కె మహేశ్ కుమార్, డి సుమంతి, హెచ్వీఆర్ వేణుకుమారి, డి రామసుబ్బారావు, జీఎల్ జగన్నాథరావు, బి కృష్ణారావు దంపతులు పలువురు పాల్గొన్నారు.

## భక్తజనంతో కిక్కిరిసిన వాడపల్లి వెంకన్న దివ్యక్షేత్రం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** చందన స్వరూపుడు కొలువై ఉన్న కోనసీమ తిరుమల వాడపల్లి దివ్య క్షేత్రం శనివారం అశేష భక్తజనంతో సోబిల్లింది. ఉదయం మూడు గంటలకు తిరుప్పావై సేవా కాలం తొలి హారతి కార్యక్రమంతో ప్రారం భమైన దర్శనాలు రాత్రి 10 గంటల వరకు ఏకధాటిగా కొనసాగాయి. స్వామివారు. దివ్యాలంకార శోభితుడై భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బాల భోగం నివేదన తదితర కార్యక్రమాలు కన్నుల పండుగ జరిగాయి. తిరుమాడ వీధులన్నీ భక్త జనంతో కిక్కిరిసాయి. భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకుని పులకించారు. రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, గుడివాడ, కాకినాడ, తుని, భీమవరం, నరసాపురం, రాజమహేంద్రవరం ఏలేశ్వరం గోకవరం అమలాపురం తదితర ప్రాంతాల నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపారు. స్వామివారికి దివ్యదర్శనములు ద్వారా, వివిధ రుసుములు ద్వారా రూ 65 లక్షలు ఆదాయం సమకూరింది. ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం అందరినీ అలరించింది. ఏర్పాట్లను చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు పర్యవేక్షించారు.